
NAYAKUDU
మన
నాయకుడు
శ్రీ రాఘవేంద్ర



# తండ్రి బాటలో తనయుడు

**శ్రీ** వై.ఎస్.జగన్‌మోహనరెడ్డి... ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఓ సంచలనం. ఉవ్వెత్తున ఎగసిన యువకెరటం. కష్టాలు, కన్నీళ్ళను విజయ సోపానాలుగా మార్చుకున్న సంకల్పదీక్షకు నిలువెత్తు రూపం. తెలుగు ప్రజలందరి హృదయాల్లో 'నాయకుడంటే జగనన్నలా ఉండాల'న్నంతగా స్ఫూర్తినింపిన యువకిశోరం.

అతి పిన్నవయస్సులోనే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అరుదైన ఘనత సాధించటం, ఆ వెంటనే పేదప్రజల కోసం మద్యం విక్రయాల మీద దశలవారీగా నియంత్రణ తీసుకురావటం, ఆరోగ్యశ్రీ పథకం పరిధిని మరింతగా పెంచటం, రివర్స్ టెండరింగ్ ద్వారా కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని ఆదాచెయ్యటం, దేశచరిత్రలోనే తొలిగా గ్రామసచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టటం, లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించటం, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆదర్శంగా తీసుకునేలా మహిళల సంరక్షణ కోసం 'దిశ' చట్టం అమలుతో పాటు దిశ పోలీస్ స్టేషన్ల ఏర్పాటు, పేద ప్రజల విద్యావసరాల కోసం అమ్మఒడి పథకం, విద్యాదీవెన, వసతిదీవెన పథకాలు, పేదల ఆకలి తీర్చటానికి గోరుముద్ద పథకం అమలు... ఇలా చెప్పుకుంటే ఎన్నో... ఎన్నెన్నో సంక్షేమ పథకాలు. మరెంతో అభివృద్ధి.

కేవలం ఒక వ్యక్తి ఒక సంవత్సర కాలంలో ఇంతటి ఘనకార్యాలు చెయ్యగలడా? అనే సందేహం రావటం సహజం. కానీ, ఆ సందేహం సాధారణ వ్యక్తుల విషయంలో మాత్రమే చెల్లుతుంది.

'ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదు. పేదింట్లో పుట్టిన ప్రతి ప్రతిభావంతుడు ఉన్నత చదువులు చదవాలి'



# మత్స్యకారులకు మహర్దశ

ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యవసాయం, దాని అనుబంధ పరిశ్రమల మీద అధికశాతం ఆధారపడిన రాష్ట్రం. వ్యవసాయ అనుబంధ పరిశ్రమల్లో ముఖ్యమైనది మత్స్య రంగం. రొయ్యలు, చేపల పెంపకం ద్వారా వేలాదిమందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తోంది. ఈ రంగం ద్వారా పన్నుల రూపంలో ప్రభుత్వాలకు పెద్ద ఎత్తున ఆదాయం సైతం సమకూరుతోంది. ఈ రంగంపై ప్రభుత్వం దృష్టి సారిస్తే మరింత అభివృద్ధి సాధ్యమవుతుంది. ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై గత ప్రభుత్వాలు దృష్టిసారించిన దాఖలాలు లేనేలేవు. ఎంతసేపటికీ పన్నుల రూపంలో భారం మోపడం తప్ప మత్స్యకారులు, ఆక్వా రైతుల గురించి ఆలోచించిన పాపాన పోలేదు.

'సంక్షేమ పథకాలతో ఎప్పటికీ ప్రజల మనస్సుల్లో ఉండిపోతాం'



యువ నాయకుడు జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి, వారి జీవితాల్లో వెలుగులు నింపటానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. నవంబరు 21, 2019 న స్వయంగా ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహనరెడ్డి వీటిని ప్రకటించారు. సాధారణంగా చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారుల జీవనం దుర్భరంగా ఉంటుంది. వారిని ఆదుకునేందుకు ప్రతి మత్స్యకారుడి కుటుంబానికి ఇచ్చే భృతిని రూ.4000 నుండి రూ.10 వేలకు పెంచింది. మరపడవలతో పాటు తెప్పలతో చేపలు పట్టే వారికి కూడా ఈ భృతి చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించడం విశేషం.



# రివర్స్ ... అదుర్స్

పాలకులు ప్రజాధనానికి సంరక్షకులు, ధర్మకర్తలుగా మాత్రమే ఉండాలి. అంతేకానీ భక్షకులుగా మారకూడదు. ఇప్పటి పాలకులకు, అప్పటి రాజులకు ఎంతో తేడా ఉంది. ఉండాలి కూడా. అప్పటి రాచరికంలో ప్రజలు కట్టే పన్నుల్లో రాజుల విలాసాలకే చాలాభాగం ఖర్చయ్యేది. కానీ, ఇప్పటి ప్రభుత్వాలు ప్రజా ప్రభుత్వాలు. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చే ప్రతి పైసా ఆదాయానికీ లెక్కలు చూపించాల్సిందే. ఇప్పటి పాలకులు కేవలం ప్రజాసేవకులు మాత్రమే. ఈ సూత్రాలన్నీ తు.చ. తప్పకుండా పాటిస్తోంది వై.ఎస్. జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఒక పక్క ఆర్థికమాంద్యం నెలకొన్న నేపథ్యంలో ప్రతి రూపాయిని పొదుపుగా, అర్థవంతంగా ఖర్చుచేయాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. అందుకనే వేలకోట్ల రూపాయలు వ్యయం అయ్యే ప్రాజెక్టుల పనుల్లో రివర్స్ టెండరింగ్ పద్ధతిని తీసుకువచ్చింది. అంచనా వ్యయం పది లక్షల రూపాయలు దాటిన ప్రతి పనికీ రివర్స్ టెండరింగ్ నిర్వహించాలని నిర్ణయించి, ఆ దిశగా చిత్తశుద్ధితో అడుగులు వేస్తోంది. తద్వారా ప్రజాధనం ఆదా చేసేందుకు కృషి చేస్తోంది.

అధికారంలోకి వచ్చిన ఏడునెలల్లోనే అక్షరాలా 1486.56 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఆదా చేసి తన చిత్తశుద్ధిని చాటుకుంది జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం. కీలకమైన పోలవరం ప్రాజెక్టు టెండర్‌తో ఈ ప్రక్రియను ప్రారంభించి శరవేగంతో ముందుకు సాగుతోంది. పోలవరం హెడ్‌వర్క్స్ జల విద్యుత్ కేంద్రం పనుల్లో అక్షరాల రూ. 782.80

**'నా ప్రస్థానంలో ప్రతి మలుపూ జన జీవితంతో ముడిపడి ఉంది'**



**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/book/Mana+Nayakudu](http://kinige.com/book/Mana+Nayakudu)

* * *